సాక్షి
కృష్ణాజిల్లా
ఆదివారం । 4 । ఫిబ్రవరి । 2024



అలరిస్తున్న హాస్యనాటికలు

విజయవాడ కల్చరల్: పీబీ సిద్ధార్థ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ హాస్య నాటికల పోటీలు అలరిస్తున్నాయి. శనివారం కపిరాజు, బూడిద, పక్కింటి మొగుడు నాటికలు ప్రదర్శించారు.



వేడుకగా రంగుల ప్రక్రియ

జగ్గయ్యపేట: పట్టణంలోని రంగుల మండపం వద్ద తిరుపతమ్మ, సహదేవతల విగ్రహాలకు రాజర్ల వంశీయులు రంగులు దిద్దే ప్రక్రియను శనివారం వేడుకగా ప్రారంభించారు.

న్యూస్‌రీల్

కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): వైఎస్సార్ కానుక పింఛను పథకం ద్వారా జిల్లాలోని లబ్ధిదారులకు శనివారం పింఛన్ల పంపిణీ కొనసాగింది. జిల్లాలో 2,46,076 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉండగా 2,37,532 మందికి పంపిణీ చేశారు. ఇంకా కేవలం 4 శాతం మాత్రమే అందించాల్సి ఉంది. జిల్లాలో ఉయ్యూరు అర్బన్, పెడన అర్బన్, మచిలీపట్నం మండలాలు పింఛన్ల పంపిణీలో మొదటి మూడు స్థానాలు సాధించినట్లు డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు.

డీఆర్వోగా పెద్ది రోజా సేవలు మరువలేనివి



చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా రెవెన్యూ అధికారిగా పెద్ది రోజా అందించిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. బదిలీపై వెళుతున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో డీఆర్వో పెద్ది రోజా వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. బందరు ఆర్డీవో ఎం. వాణి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ డీఆర్వోగా పెద్ది రోజా కొద్ది కాలం పనిచేసినప్పటికీ అంకితభావంతో విధులు నిర్వహించారని చెప్పారు. అనంతరం రోజాను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు ఎంవీ శ్యామ్‌నాథ్, పామర్తి శ్రీనివాస్, సుభాష్‌చంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

8న మచిలీపట్నంలో మెగా జాబ్‌మేళా

మచిలీపట్నంటౌన్: జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన మచిలీపట్నంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి దేవరపల్లి విక్టర్‌బాబు , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పవిత్ర డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. జాబ్‌మేళాలలో పలు ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమో ఇన్ మెకానిక్స్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు ఉన్న నిరుద్యోగులు పూర్తి బయోడేటాతో ధ్రువపత్రాల జిరాక్స్‌లతో ఆధార్‌కార్డు తో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. నెల జీతం రూ. 12 నుంచి రూ. 20 వేల వరకు లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు 8142416211 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ధాన్యం సేకరణపై జేసీ సమీక్ష



కంకిపాడు: ధాన్యం సేకరణ సమర్థంగా సాగాలని జేసీ గీతాంజలి శర్మ ఆదేశించారు. మండలంలోని దావులూరు గ్రామంలోని బాలాజీ రైస్ మిల్లును శనివారం ఆమె సందర్శించారు. సేకరించిన ధాన్యం, తేమ శాతం పరిశీలన రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ జరిగిన తీరుపై అధికారులు, రైస్ మిల్లు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గీతాంజలి శర్మ మాట్లాడుతూ ధాన్యం సేకరన సమర్థంగా సాగాలని, రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపణలు వస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలని సూచించారు. పరిశీలనలో డీఎస్‌ఓ పార్వతి, డెప్యూటీ తహసీల్దార్ నాగరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● ఏలూరు.. జనహోరు





దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

సార్వత్రిక పోరుకు 'సిద్ధం'

- ఎన్నికల శంఖారావం **పూరించిన** సీఎం వైఎస్ జగన్
- జన సునామీని తలపించిన దెందులూరు సహారా **గ్రౌండ్స్**
- కోస్తాంధ్ర నుంచి లక్షల**ాది మంది రాక**
- మండుటెండను సైతం **లెక్కచేయని వైనం**
- అంచనాలకు మించిన జనంతో కిక్కిరిసిన **ప్రాంగణం**
- పార్టీ శ్రేణుల్లో సమరో**త్సాహం నింపిన** ముఖ్యమంత్రి ప్రసంగం
- ఏలూరు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభ

సమరోత్సాహం

కృష్ణా, గోదావరి పరవళ్లు తొక్కినట్టుగా.. కొల్లేరు ఉప్పొంగినట్టుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరిస్తూ ఏలూరు జిల్లా దెందులూరు వేదికగా నిర్వహించిన 'సిద్ధం' బహిరంగ సభ జన సునామీని తలపించింది.. నేల ఈనిందా.. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా పూర్వ ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై జగన్.. జైజై జగనన్న నినాదాలతో మార్మోగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం నుంచి ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకుని జననేత రాక కోసం ఎదురుచూశారు.



మేము సైతం సిద్ధం



అభిమాన తరంగం.. వాకింగ్ వేపై నడుస్తూ అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



విజయమే లక్ష్యంగా..

సాక్షి, భీమవరం: సార్వత్రిక ఎన్నికల భేరీ మోగిస్తూ ఏలూరు జిల్లా దెందులూరులోని సహారా గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' భారీ బహిరంగ సభకు కోస్తాంధ్రలోని పూర్వ తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో 50 నియోజకవర్గాల నుంచి వందలాది బస్సులు, వేలాది కారుల్లో లక్షలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఏలూరు చరిత్రలో ఇదే అతి పెద్ద సభ కావడం విశేషం. సీఎం జగన్ మధ్యాహ్నం 3.30 గంటలకు సభావేదిక వద్దకు రానుండగా గ్యాలరీల్లో కూర్చుని ఆయన్ను చూడాలన్న ఆశతో మండుటెండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడం ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటల సమయానికి 110 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన గ్యాలరీలన్నీ జనంతో నిండిపోయాయి. గ్రౌండ్ ఖాళీ లేకపోవడం, అంచనాలకు మించి జనం రావడంతో మిగిలిన వారు సభా ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న జాతీయ రహదారిపై నుంచి సభను వీక్షించారు. మధ్యాహ్న సమయంలో 33 డిగ్రీలకు పైగా ఎండ ఉన్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోకుండా సీఎం జగన్ ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా దాహార్తిని తీర్చేందుకు ముందుగానే భారీ ఎత్తున గ్యాలరీల వద్ద చల్లటి మజ్జిగ ప్యాకెట్లను నాయకులు అందుబాటులో ఉంచారు.

18 నిమిషాల పాటు వాకింగ్‌వే పైనే..

మధ్యాహ్నం 3.45 గంటల సమయానికి సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం జగన్ వేదికపై ఉన్న నాయకులను పేరుపేరునా పలకరించారు. దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నేరుగా సభా ప్రాంగణం మొత్తం కవర్ చేస్తూ ఫ్యాను ఆకారంలో ఏర్పాటుచేసిన వాకింగ్‌వే పైకి చేరుకున్నారు. పది నిమిషాల పాటు ప్రజలందరికీ అభివాదం చేస్తూ వాకింగ్‌వే మొత్తం తిరగడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ప్రసంగం అనంతరం కూడా ఆయన మరోమారు వాకింగ్‌వే మీదుగా జనం మధ్యలోకి వచ్చారు. ఎనిమిది నిమిషాల పాటు ప్రజలను పలకరిస్తూ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ క్రమంలో ఒక యువకుడు సెల్ఫీ కోసం వాకింగ్‌వే పైకి దూసుకురాగా సెక్యూరిటీ ఆపుచేసే ప్రయత్నం చేసింది. సీఎం జగన్ వారిని వారించి యువకుడిని నవ్వుతూ పలకరించి సెల్ఫీ దిగారు.

ప్రగతిని వివరిస్తూ.. కుట్రలను ఎండగడుతూ..

సీఎం జగన్ దాదాపు 70 నిమిషాల పాటు ప్రసంగించి 57 నెలల్లో కనీవినీ ఎరుగని రీతిలో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తెచ్చిన విప్లవాత్మక మార్పులు వివరిస్తూ.. ప్రతిపక్షాల కుట్ర రాజకీయాలను ఎండగడుతూ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపారు. 'దిగజారుడు పార్టీలన్నింటికీ జగన్ టార్గెట్, పేదల భవిష్యత్ టార్గెట్, సంక్షేమం టార్గెట్.. వారితో యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా..' అని సీఎం జగన్ అన్నప్పుడు 'ఎంతమంది కలిసొచ్చినా ఎదురించేందుకు మేం సిద్ధం' అంటూ ప్రజలు నినదించారు. 'కౌరవ సేనను మరలా ఓడించేందుకు.. మరో గొప్ప విజయం సాధించేందుకు మీరు సిద్ధమా' అని సీఎం జగన్ అన్నప్పుడూ 'మేము సిద్ధమే' అంటూ గొంతెత్తారు. సీఎం జగన్ ప్రసంగిస్తున్నంతసేపూ ఈలలు, చప్పట్లతో యువకులు, మహిళలు, అభిమానులు మద్దతు పలికారు. ప్రజల ఉత్సాహం చూసి ముఖ్యమంత్రి సైతం చిరునవ్వుతో అభివాదం చేశారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేయకపోగా అవినీతి, అభూత కల్పనతో పాలన సాగించారని విమర్శించినప్పుడు 'నిజం' అంటూ ప్రజలు మద్దతు తెలిపారు.



పెడనలో బస్సుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాము

దుష్టచతుష్టయానికి దత్తపుత్రుడు తోడయ్యాడు.. ఒక్కరూ ఇక్కడ ఉండరూ అంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్ అన్నప్పుడు 'అవును' అంటూ గొంతు కలిపారు. ఇలా ఆద్యంతం సీఎం ప్రసంగం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది.

సిద్ధం సభలో సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, కారుమూరి వెంకటనాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, పినిపే విశ్వరూప్, ఎంపీలు నందిగం సురేష్, కేశినేని నాని, మార్గాని భరత్, కోటగిరి శ్రీధర్, చింతా అనురాధ, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వంగా గీత, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, కురసాల కన్నబాబు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ముదునూరి ప్రసాదరాజు, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కౌరు శ్రీనివాస్, జయమంగళం వెంకటరమణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, దూలం నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, మేకా వెంకటప్రతాప్ అప్పారావు, పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, ఏలూరు, నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్తలు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, గూడూరి ఉమాబాల, పాలకొల్లు, చింతలపూడి సమన్వయకర్తలు గుడాల గోపి, కంభం విజయరాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



కార్యకర్తలతో కలిసి సిద్ధం సభకు వెళ్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని

సభ సూపర్ సక్సెస్



ఆళ్ల నాని | కారుమూరి సునీల్‌కుమార్ | కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'సిద్ధం' ఎన్నికల సన్నాహక భారీ బహిరంగ సభను సూపర్ సక్సెస్ చేసిన వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, నాయకులకు, శ్రేణులు, వలంటీర్లకు పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగన్‌పై, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి సిద్ధం సభ భారీగా విజయవంతం కావడమే నిదర్శనమన్నారు. ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి హాజరై, తమ అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కృష్ణా జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 81435 03084 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు.

అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
గుడివాడ	రూ. 690/-
పెనమలూరు	రూ. 725/-
గన్నవరం	రూ. 795/-
పెడన	రూ. 765/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
మచిలీపట్నం	రూ. 720/-
అవనిగడ్డ	రూ. 655/-
పామర్రు	రూ. 645/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 95536 92031

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

04-02-2024

క్లుప్తంగా

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



పెనమలూరు: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రద్యుమ్న అన్నారు. కానూరులోని స్కాట్ స్పైన్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం ఎస్ టు ఎస్ ఫియా చాంపియన్ షిప్ లీగ్ 2024ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచినేని శాంతి, సీఈవో జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ పాల్గొన్నారు.

నాటక రంగానికి విజయభాస్కర్ కృషి వెలకట్టలేనిది

విజయవాడ కల్చరల్: తెలుగు నాటక రంగానికి నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని నాటక పరిశోధకుడు కందిమళ్ల సాంబశివరావు అన్నారు. సుమధుర కళానికేతన్ 50వ వార్షికోత్సవాల సందర్భంగా మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో నిర్వహిస్తున్న 26 వ జాతీయ హాస్యనాటికల పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. శనివారం నాటి కార్యక్రమంలో కళానికేతన్ నిర్వాహక సంఘ సభ్యుడు శనగల కబీర్‌దాసు స్మారక పురస్కారాన్ని నాటక రచయిత కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాల గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్‌కు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కందిమళ్ల సాంబశివరావు మాట్లాడుతూ విజయభాస్కర్ భాషా సాంస్కృతిక శాఖ అధికారిగా పనిచేస్తున్న సమయంలో ఎందరో మరుగున పడిన నటులు, నాటకాలను వెలుగు లోకి తీసుకువచ్చారని చెప్పారు. సూత రంగస్థలి పేరుతో పరిశోధనా గ్రంథం వెలుగులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పురస్కార గ్రహీత డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరముందన్నారు. సత్కార కార్యక్రమంలో సుమధుర కళానికేతన్ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎంసీ దాస్, సుమధర కళానికేతన్ క్యారదర్శి భాస్కర శర్మ, కళారంగ ప్రముఖుడు గోళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రదర్శనగా న్యూమోడరన్ ఆర్ట్స్ థియేటర్ వారి కపిరాజు నాటకం ప్రదర్శించారు. రచన దర్శకత్వం డాక్టర్ ఎమ్ఎస్ చౌదరి. పోటీ నాటికలుగా పక్కంటి మొగుడు, బూడిద, కలిసుంటే నాటికలను ప్రదర్శించారు. ఉదయం నాగార్జున విశ్వవిద్యాలయం, సుమధర కళానికేతన్, పీబీ సిద్ధార్థ కళాశాల సౌజన్యంతో యువత–నాటక రంగ సృజనాత్మకత అంశంపై సెమినార్ నిర్వహించారు. యూనివర్సిటీ డీన్ భూషణ నాటక రంగంలోని మెలకువలను గురించి వివరించారు.



విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆటోరియంలో కపిరాజు నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు



కబీర్ దాస్ స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల రచయిత దీర్ఘాసి విజయభాస్కర్‌కు అందజేస్తున్న కందిమళ్ల తదితరులు

కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌లు సక్రమంగా అందజేయాలి

సెంట్రల్ ఇంటర్నల్ పెన్షన్ కమిటీ టీం లీడర్ చటోపాధ్యాయ

గుడివాడరూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ పేదలకు అందజేస్తున్న పెన్షన్‌లను సక్రమంగా అందజేయాలని సెంట్రల్ ఇంటర్నల్ పెన్షన్ కమిటీ టీం లీడర్ చటోపాధ్యాయ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో సచివాలయాల ద్వారా అందజేస్తున్న పెన్షన్‌లను ఆడిట్ చేసి, పరిశీలించేందుకు శనివారం పెదపారుపూడి మండలం వానపాముల, పెదపారుపూడి సచివాలయాలతో పాటు గుడివాడ మండలం బిళ్లపాడు, రామనపూడి గ్రామాల్లోని సచివాలయాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా టీం సభ్యులతో కలసి ఆయన పెన్షన్‌లు ఏ విధంగా పంపిణీ చేస్తున్నారు, ఇతర విషయాలను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న పెన్షన్‌లు సక్రమంగా వారికి అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లాలోని సచివాలయాలను సందర్శించామన్నారు. ఇప్పటి వరకు సందర్శించిన సచివాలయాల్లో పెన్షన్‌ల పంపిణీ సమర్థంగా అమలు చేస్తున్నారని, మిగిలిన సచివాలయాలను కూడా సందర్శించి నివేదికలు సిద్ధం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీం సభ్యులు పి.రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, అవధానులు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, దయామణి పాల్గొన్నారు.



బిళ్లపాడు సచివాలయంలో పెన్షన్‌ల పంపిణీ రికార్డులను పరిశీలిస్తున్న పెన్షన్ కమిటీ టీం సభ్యులు

వానపాములలో...

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో 2020–21 సంవత్సరానికి డీఆర్‌డీఏ వైఎస్సార్ క్రాంతి పథకం సంబంధించి పింఛన్ల పంపిణీ అమలు తీరుపై న్యూఢిల్లీ బృందం శనివారం పరిశీలించింది. వానపాముల సచివాలయాల పరిధిలోని వానపాముల, కొర్నిపాడు, రావులపాడు, జమీదింటకుర్రు గ్రామాల్లో పింఛన్లు పొందిన లబ్ధిదారులను పింఛన్ సక్రమంగా అందుతుందా లేదా, ఏమైనా లోపాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు.

7 నుంచి మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ సమావేశాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 7వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణయ్య తెలిపారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎఫ్ఎంఆర్ఏఐ జనరల్ కౌన్సిల్ సమావేశాలు 7వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమై 9వ తేదీ వరకు జరుగుతాయన్నారు. రాష్ట్ర మహాసభలు 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 11వ తేదీ వరకు జరుగుతాయన్నారు. రైట్ టు హెల్త్ అనే నినాదంతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాల్లో ఆహ్వాన సంఘం చైర్మన్ డాక్టర్ ఎ.పూర్ణానంద్, ఎఫ్ఎంఆర్ఏఐ వ్యవస్థాపకుడు జె.ఎస్.మజుందర్, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, అసోసియేషన్ ప్రతినిధులు ప్రసంగిస్తారని తెలిపారు.

క్యాన్సర్ కణితికి అరుదైన శస్త్ర చికిత్స

లబ్బీపేట(విజయవాడతూర్పు): అరవై ఏళ్ల రోగి ఎడమ భుజం, దిగువ మెడ ప్రాంతంలో అల్సెరో ప్రొలిఫెరేటివ్ కణితి(భారీ క్యాన్సర్ కణితి)ని అమెరికన్ ఆంకాలజీ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సతో విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా రోగి శస్త్ర చికిత్స వివరాలను సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్ కోదూరు వివరించారు. విజయవాడకు చెందిన 60 ఏళ్ల వృద్ధునికి 2015లో భుజంపై కణితి రావడంతో శస్త్ర చికిత్స చేసి తొలగించారు. అది మరలా పునరావృతమై ప్రాణాంతక పెరిఫెరాల్ నెర్వ్ షీత్ ట్యూమర్‌తో రోగి బాధపడుతున్నట్లు నిర్ధారించామని తెలిపారు. అతనికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, నిపుణులైన ఆంకాలజిస్టుల బృందం అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు చెప్పారు. లింబ్ సాల్వేజ్ సర్జరీగా పిలిచే అత్యంత క్లిష్టమైన ఫ్లాప్ రీకన్‌స్ట్రక్షన్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి కీమోథెరపీలో ఉన్నట్లు తెలిపారు. అధునాతన పరికరాలు, కచ్చితత్వంతో కూడిన సమగ్ర చికిత్స ప్రణాళికతో క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పొట్ట కూటి కోసం వచ్చి...

కృష్ణలంక(విజయవాడతూర్పు): లారీ ఢీకొని ఓ కార్పెంటర్ దుర్మరణం పాలైన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విక్రం చౌహాన్(20) కార్పెంటర్ పని నిమిత్తం శనివారం సాయంత్రం నగరానికి వచ్చాడు. అదే ప్రాంతానికి చెందిన అతని స్నేహితుడు పింటు చౌహాన్ కూలి పనులు చేసుకుంటూ రాణిగారి తోటలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. విక్రం చౌహాన్‌ను తన ఇంటికి తీసుకొచ్చేందుకు పింటు చౌహాన్ రైల్వేస్టేషన్‌కు వెళ్లాడు. అక్కడ తన ద్విచక్ర వాహనంపై వెనుక విక్రంను ఎక్కించుకుని తన ఇంటికి బయలుదేరాడు. రాత్రి 10 గంటల సమయంలో నేతాజీ వంతెన సమీపంలోని సాయిబాబా గుడి వద్దకు చేరుకోగానే వారధి వైపు నుంచి బెంజిసర్కిల్ వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై నుంచి ఇద్దరు కిందపడిపోగా, తీవ్ర రక్తస్రావమైన విక్రం అక్కడికక్కడే మృతి చెందాడు. పింటు స్వల్ప గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని లారీ డ్రయివర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

అప్రమత్తత లేకుంటే పెను ప్రమాదం

వీరులపాడు: అత్యధికంగా మండే స్వభావం కలిగిన చమురు ఉత్పత్తులు లీకైనప్పుడు అప్రమత్తంగా వ్యవహరించకుంటే పెను ప్రమాదాలు సంభవిస్తాయని డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు తెలిపారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, గెయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని జమ్మవరం గ్రామ పరిధిలోని హెచ్‌పీసీఎల్ విజయవాడ–ధర్మపురి పైప్‌లైన్, విశాఖ–విజయవాడ–సికింద్రాబాద్ పైప్‌లైన్, గెయిల్ విశాఖ–సికింద్రాబాద్ పైప్‌లైన్‌ల వద్ద ఎమర్జెన్సీ రెస్పాన్స్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను అనుసరించి శనివారం ఆఫ్‌సైట్ మాక్‌డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చమురు ఉత్పత్తులు లీకై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శంకరరావు, ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, గెయిల్ ఇండియా డీజీఎం వాసు, హెచ్‌పీసీఎల్ డీజీఎం కృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



చమురు ఉత్పత్తులు లీకైన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న అధికారి

WANTED TEACHING STAFF (only Female)

DON BOSCO SCHOOL (CBSE), Gunadala

- Nursery / LKG / UKG - MOTHER TEACHERS
- PRIMARY TEACHERS (1st to 5th): TELUGU, HINDI, ENGLISH, MATHS, SCIENCE, SOCIAL
- HIGH SCHOOL (6th to 10th): TELUGU, HINDI, ENGLISH, MATHS, N.S, P.S, SOCIAL
- ATR & CRAFT Teachers
- QUALIFICATION: D.ED, B.ED (Fluency in English is must)

Contact: 7995314443

E-mail id: dbschoolgunadalacbse@gmail.com

Last Date: 11.02.24

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1

ఇ.ప్రొక్యూర్‌మెంట్ / సీల్డు టెండరు ప్రకటన   ఆర్.సి.నెం. ఎ6/1/8334/2023, తేది: 29-01-2024

ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు అనగా సం.ర కాలపరిమితికి 1) పూలు, పూల దండలు సప్లయి, ప్రత్యేక పూల అలంకరణ కొరకు 2) వస్తువులు సప్లయి కొరకు 3) పండ్లు, పండ్ల రసములు, తిమలపాకులు వగైరా సప్లయి కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు https://tender.apeprocurement.gov.in లో A.P. Endowments Department నందు చూడగలరు. బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది / సమయం: 05-02-2024 ఉ. 11 గం.ల నుండి, బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు తేది/సమయం: 21-02-2024 మ. 1 గం. వరకు. వివరములకు సెల్: 8309668157 ను సంప్రదించగలరు.

అన్నిత సేవ, పరోక్ష సేవ మరియు వివరాముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

కర్నాటి రాంబాబు, చైర్మన్, ధర్మకర్తల మండలి   సం- కే.ఎస్. రామరావు, ఐ.ఏ.ఎస్., కార్యనిర్వహణాధికారి

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

PEDANA MUNICIPALITY

E- PROCUREMENT NOTICE

Name of the work: Providing CC Roads and CC Drains in Various wards of Pedana Municipality under GGMP (2nd call)-(14 works).

Estimate Contract Value: - **Rs.59,86,712/-**

Last date/Time of receipt of tender : 09/02/2024 at 5:00 PM

Name and Address of the Municipal Commissioner:

Municipal Commissioner, Pedana municipality, PIN Code No: 521366 Fax: 08672-248639

Further details can be seen @ e procurement market place *http://tender.apeprocurement.gov.in*

Sd/- **B. MAHENDRA,**
Commissioner, Pedana Municipality.

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భీమడోలు బ్రాంచ్ (00451)

భీమడోలు, ఏలూరు జిల్లా, ఆం.ప్ర. ఫోన్: 9324500451

స్వాధీనత ప్రకటన రూల్ 3 (1) (స్థిరాస్తి కొరకు)

[illegible] **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమడోలు బ్రాంచ్ (00451)** [illegible] **తేది.19.10.2023**న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. [illegible] **రూ.46,05,914.00** [illegible] **తేది.30.01.2024** [illegible] **రూ.45,05,914.00** [illegible] **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమడోలు బ్రాంచ్ (00451)** [illegible]

స్థిరాస్తుల వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, [illegible] గ్రామం, ఆర్‌ఎస్ నెం.160/15 & 160/16లో [illegible] 242 చ.గు.ల [illegible] డోర్ నెం.4-65 [illegible]

తేది : 30.01.2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank విజయవాడ బ్రాంచ్, ఆర్. ఆర్. అప్పారావు వీధి, విజయవాడ-520001. ఫోన్ : 0866-2560104, 6928406061 ఇ-మెయిల్ : ubin0[illegible]@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ బ్రాంచి వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

[illegible] : 1) శ్రీమతి [illegible] 2) శ్రీమతి [illegible] 1740 [illegible] 3) శ్రీమతి [illegible] 4) [illegible] 390 [illegible] 86401 [illegible] 5) [illegible] 18-5-30 [illegible] 520003. 6) శ్రీ [illegible] 520003 [illegible]

[illegible]

[illegible]	పరిమితి (రూ.)	ది.26-01-2024 నాటికి బకాయి మొత్తం
[illegible] 060630100064691	రూ.3,00,00,000/-	రూ. 2,67,60,599.40 పై॥

[illegible] నెం.19 [illegible] నెం.8 [illegible] నెం.4 [illegible] నెం.22 మరియు 23 [illegible] నెం.1431 [illegible] నెం.17084/[illegible] నెం.122031 [illegible] నెం.18-1-60 [illegible] 1200 [illegible]

[illegible] ది.26-01-2024 [illegible] ది.26-01-2024 [illegible] రూ.2,67,60,599.40 పై॥ [illegible] SARFAESI [illegible]

స్థలం : విజయవాడ, తేది : [illegible]   సం/- [illegible] & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ Prabhas College (Since: 1994) VJA. (Dist/Online) MBA, MCA, BCA, BBA, BA, B.Com, B.Sc., MA, M.Com, M.Sc., B/M.Lis. ✆ 0866 - 2532525 / 1306, 94418 02525

■ పారామెడికల్ అల్, సిద్ధ, నేచురోపతి, యోగా వంటివన్ను యునాని ELe Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ అప్రైజర్, ఫిట్టర్, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632

REAL ESTATE

■ నందిగామ కుమార స్వామి సెంటర్ దగ్గర 200 చ.గ.ల్లో 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్ 45 లక్షలకే & ప్లాట్లు అమ్మకం. ✆ 95024 70424, 88858 58555.

■ గొల్లపూడి, రాయనపాడు, భవానీపురం పరిసర ప్రాంతాలలో RK, జనసైన్య, కల్యాణరుపు మరియితర వెంచర్లలోనైనా ప్లాట్లు, పొలాలు అమ్మదలచినవారు సంప్రదించండి ✆ 83096 51864

■ రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కస్టర్ న్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098989

FLAT FOR SALE

■ పీవీపీ, ఆంధ్రభూమి, మాటీ గ్ర షోరూం వెనుక సిద్ధిసాయి హైట్స్‌లో. 4th ఫ్లోర్ E/F, WF ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK-2 ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ.), Ready to Occupy. price-53 lacks ✆ 98492 42413

■ గొల్లపూడి, GIG ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, గ్రూప్ హౌస్ నందు 2 BHK, 1015 Sft కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకం. (రేటు 28 లక్షలు) సంప్ర: ✆ 86399 86842

■ కానూరు కెనడీ స్కూల్ ఎదురుగా 3 BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడపలో లీ-అవుట్ నందు నిర్మాణంలో ఉన్న 155 గ॥ల జీ+1, జీ+2 ఇండిపెండెంట్ హౌసులు కలవు. ✆ 70750 17255

■ విజయవాడ - రామవరప్పాడు - అబోనగర్ రోడ్డు బళ్ళెం వారి వీధిలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ కవర్డ్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకమునకు కలదు. ✆ 80747 18582

■ Loyola Gardens, Friends Plaza 1st floor 3 BHK fully furnished 1590 Sft with car parking flat for sale. ✆ 8142242239, 9493120419

■ 3 BHK 2160 Sft Ayodhya Gated Community Gannavaram. Swimming Pool, Club House, Ready to occupy. ✆ 99492 16975 No Brokers.

■ కానూరు, మన గార్డెన్స్ దగ్గర యర్ర సత్యంగారి వీధిలో, ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్ కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో కలవు ✆ 81211 51014, 95056 56333

HOUSE FOR SALE

■ నెలకు 90,000/- అద్దెలు వచ్చే 250 చ॥గ॥ల లో నిర్మించిన G+3+ పెంట్‌హౌస్ గల బిల్డింగ్ విజయవాడ, ప్రసాదంపాడులో అమ్మకమునకు కలదు. రేటు : 3.5 Cr. ✆ 76720 94576

■ రోజుకు 10వేలు ఆదాయం తెచ్చే గెస్ట్ హౌస్ లు , ఎక్కువ అద్దెలు వచ్చే క్రొత్త ఇళ్లు/అపార్ట్ మెంట్స్ అమ్మకం. సంప్రదించండి ✆ 93462 07177

■ కానూరు అన్నే అరుణ బిజినెస్ దగ్గర నార్త్ + వెస్ట్ కార్నర్ మరియు నార్త్ ఫేసింగ్‌లో ఒకొక్కటి 151.5 చ॥గ॥లో మాడే నూతనంగా నిర్మించబడిన ఫుల్లి ఫర్నిష్డ్ డీలక్స్ ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. ✆ 9949057000

■ యలమంచిలి స్ట్రీట్ స్టార్ రోడ్ మురళి నగర్‌లో వెస్ట్ ఫేసింగ్ మాడే నూతనంగా నిర్మించబడిన ఫుల్లీ ఫర్నిష్డ్ డీలక్స్ ఇండిపెండెంట్ హౌస్ 164 చ॥గ॥ అమ్మకం సంప్ర ✆ 8639005711, 9949057000

LAND FOR SALE

■ విజయవాడ దగ్గర, పి.నైనవరం గ్రామం నందు ఇళ్ళ మధ్యన 1380 చ॥గ॥ల స్థలం అమ్మకం. నో బ్రోకర్స్ ✆ 90593 60344

■ పెడనకు 3 కి.మీ. దూరంలో బంటుమిల్లి NH-216 రోడ్డుకు ఆనుకొని య. 1.86 వ్యవసాయ భూమి గాను / కమర్షియల్ గాను అమ్మకం. ✆ 90525 13777, 98852 35642

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, ద్వైవాలరావూరుగ్రామంలో 8 & 7 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. ✆ 99891 57441, 99088 62323

VILLA FOR SALE

■ Super Premium Villas for sale Beside CM Residence, Tadepalli 444 Sq. Yards, 8500 Sft with 4 car Parking. West Facing. Ph : 93953 62464, 94901 96474

PLOT FOR SALE

■ నున్న, ముస్తాబాద్ ప్రాంతంలో హైవే రోడ్డుకు అతి సమీపంలో సెంటు కేవలం 7000/- ఆగిరిపల్లి వట్టిగుడిపాడు సమీపంలో సెంటు 3000/-ఇన్‌స్టాల్‌మెంట్ కలదు. ✆ 8074698233

■ Plot for Sale. House Site Plot with LRS. 209 Square Yards. Near Ganguru, Vijayawada. Cont : ✆ 94419 80827

■ CRDA Layout LP No. 23/2022 గేటెడ్ కమ్యూనిటీ రామవరప్పాడు దగ్గరలో 150 గజాలు ఇళ్లు 42 లక్షలు గజం 13,500/- లోన్ సౌకర్యం కలదు. ✆ 92460 30956, 92906 68557

■ VJA అమరావతి రాజధాని మంగళగిరి, బెంజ్ సర్కిల్‌కి 4 కి.మీ. బందరురోడ్డు, గన్నవరం, కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 16,500/- సంప్ర : ✆ 97033 13505

■ AP అమరావతి ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు 29 గ్రామాలలో వెలగపూడి సచివాలయం ఎదురు 270, 120, 90 sq & హైకోర్టు వద్ద 500 sq & రాయపూడి MLA క్వార్టర్స్ వద్ద 480 & 780 SRM & VIT & అమృత యూనివర్సిటీ ల మధ్య 120, 250,500,1140,2430 గజాల LPS నివాస & వాణిజ్యవిల్లా ప్లాట్స్ అమ్మకం ✆ 9290763488

■ విజయవాడ దగ్గర పెనమలూరు పోరంకి వరం రోడ్‌లో సూర్యచంద్ర ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్ ప్రక్కన 2698 చ.గ. అమ్మకానికి కలవు. సంప్ర ✆ 90305 06249

■ బందరు రోడ్డుకు దగ్గర, ఈడుపుగల్లులో ఇళ్ళ మధ్య సెంటు 4 1/2 లక్షలకే, చలివేంద్రపాలెంలో ఈస్ట్ బైపాస్ ఆనుకొని 62 సెంట్లు పొలం సెంటు 1.60కు అమ్మబడును. సంప్ర. ✆ 94902 21722

■ Commercial Plot For Sale. 1083 గజాలు, దక్షిణం వైపుకు 40 అడుగుల రోడ్, బరస్ యార్డ్ భవానీపురం, విజయవాడ. Owner : 93999 38797

TO-LET

■ గురునానక్ కాలనీ మెయిన్‌రోడ్ దగ్గర లో 3 BHK 1500 S.ft. న్యూ ఫ్లాట్ అద్దెకు కలదు. రెంట్ : 28,000/- ✆ 98853 99999

■ విజయవాడ, పెనమలూరు, కౌండిన్య నగర్‌లో 2 B/R ఫ్లాట్ అద్దెకు కలదు. రెంటు రూ. 7,500/- సంప్రదించండి. ✆ 81060 13315, 89776 44269

■ అయ్యప్పనగర్, 4వ రోడ్డు చివర, బ్రైజర్ ఎంప్లాయీస్ కాలనీ, 2వ రోడ్డులో గాయత్రి ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో 3 BHK ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు ✆ 98666 98148

RENT

■ 2 Bed Room Newly built House for Rent Bethavolu, Gudivada. Contact : 9710088333.

TO-LET COMMERCIAL

■ విజయవాడ, విద్యాధరపురం, గుప్తా సెంటర్, షాదిఖానా రోడ్డు, డోరు నెం. 1-3-18/36 నందు 34x24 కొలతలు కలిగిన గోడౌన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 9398874143

■ Office / Godown Independent East Facing 4200 Sft in Dt Floor & 2000 Sft in GF for Rent @ Maruthi Nagar, Masjid Rd, VJA. ✆ 70132 15054, 79899 29043.

■ Rent for Individual 2 Room with Attached Bathroom Big Verandah Open Balcony on 1st Floor @ Bhadrayyanagar, Patamata Nr. N.T.R Statue Ideal For Boutiques. Ph : 98490 29977

SERVICES

BUSINESS OFFER

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్టును అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు ✆ 9773917835.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9281406790, 7672016790

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

ఓల్డేజ్ హోం

■ సాయి హోంకేర్ & ఓల్డేజ్: వృద్ధులకు, పేషంట్లకు అన్ని రకముల సేవలకు 24 గం. అటెండర్స్‌ను పంపగలము. (ఆయాలు, అటెండర్స్ కావలెను జీ+భో+వ ఫ్రీ) ✆ 7569830177, 8888868009.

WANTED

■ Wanted Engineers & Computer Graduates for Reputed Company in Vijayawada. ✆ 6309148832. Send resume to hydsalesak1@gmail.com

■ VJA స్టార్ హోటల్స్, సాఫ్ట్‌వేర్, హాస్పిటల్స్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ ✆ 8341 456 799

■ రియల్ ఎస్టేట్ మరియు బ్యూటీ క్లినిక్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్ కావలెను. లబ్బీపేట, విజయవాడ. ✆ 99897 34771, 97046 97004

■ Wanted Accountant Send your resume to : cmtlabsvijayawada@gmail.com

■ వరల్డ్ లీడింగ్ బ్యాంక్ అనుబంధ సంస్థలో వర్క్ ఫ్రమ్ హోమ్ పనిచేయుటకు హౌస్‌వైఫ్స్, రిటైర్డ్ పీపుల్ కావలెను. అ : ఇంటర్+, జీతం:25K+,వ:30 to 75 ✆ 80193 95999

■ Receptionist for Luxury Rooms & Banqut Hall Location, Gollapudi, Contact : ✆ 99665 26555

■ గొల్లపూడి ప్రముఖ ఓపెన్ హాల్ రెస్టారెంట్ నందు వర్క్ చేయుటకు టీ మాస్టర్, మాల్టిప్స్ జ్యూస్ మాస్టర్, బెంగాలి స్వీట్ మాస్టర్, బేకరి మాస్టర్ కావలెను ✆ 96521 15888

■ మా సెక్యూరిటీ సంస్థ నందు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఆయాలు, హౌస్ కీపర్స్, వార్డ్ బాయ్స్, పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ వెహికల్ ఫైనాన్స్ & హెల్త్ ఇన్సూరెన్స్, లేడీ టెలీకాలర్ కమ్ సిస్టమ్ ఆపరేటర్-2, 8K+ బోనస్, 9.30-6.30, నో టార్గెట్స్, (లోకల్స్ మాత్రమే) కావలెను. Q:12th+ ✆ 9550428989

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ. 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843

■ Luminious కంపెనీ Inverters & UPS సర్వీసింగ్ కొరకు ఫీల్డ్‌వర్క్ చేయుటకు ITI/Diploma, Electrical / Electronics అభ్యర్థులు కావలెను ✆ 94403 17317

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 63010 53500, 92814 52828

■ విజయవాడలో పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో / ఆఫీసులలో పనిచేసి రిటైర్డ్ అయిన అనుభవజ్ఞులు కావలెను. సంప్ర॥ ✆ 91779 63720

■ ప్రముఖ ట్రైనింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ టెలీకాలర్స్ కావలెను. Any డిగ్రీ, fixed Salary+ incentives. Near Sentini Hospital, VJA : 9281406790/7672016790

■ Walk in interviews on 5-2-24 for Staff Nurses/Nursing Officers M/F Wanted Saudi Arabia (abroad). Vin Academy Placements, Vijayawada Rural, Gollapudi. ✆ 94934 37855

■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561

■ కంట్రోల్, నున్న, అజిత్‌సింగ్ & కంకిపాడులలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Exp) కావలెను. Q: 10th P/F, Age: 30-56Y, డ్యూటీ: 12 గం, జీ: 11,000/- ✆ 7386012524, 9640141999

■ Wanted maths teacheres to teach 4th to 9th Classes. Cont. Nethaji High School, Bhavanipuram, Vijayawada. ✆ 94405 34924

■ విజయవాడ దబ్బావాలాకు లోకల్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కల్గిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర॥ ✆ 99487 08094, 78936 40640

■ Wanted Public Relations Manager (Female) with Good Communication Skills for Educational Consultancy. Attractive Salary & Benefits ✆ 8328524977

■ విజయవాడ సిటీ, ఎనికేపాడు, సింగ్‌నగర్‌లో జంట్స్ సెక్యూరిటీ గార్డులు కావలెను. Qly: 10th పైన, 12,000/- పైన, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత. ✆ 94402 29592, 94947 22046

■ విజయవాడ, బందరు రోడ్డులోని ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్ & కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్స్ కావలెను. (Exp: 1 to 3 yrs) సంప్ర॥ ✆ 91009 62099.

■ స్వీట్ మ్యాజిక్, Opp. డి.వి. మనార్, ఎం.జి. రోడ్, విజయవాడ, క్యాషియర్స్ (M/F), సూపర్‌వైజర్స్ (Male) కావలెను. బయోడేటాతో పై అడ్రస్సునందు సంప్రదించండి.

■ Wanted Call Center Executive and Office Executive for Ashok Leyland Authorized Service dealer at Vijayawada Minimum Computer Knowledge Madatory Contact: 8499017199 / 9346004721

■ విజయవాడ సిటీలోని ఎడ్యుకేషనల్ ఆఫీస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ వర్క్ (DTP) వచ్చిన అమ్మాయి కావలెను. సంప్ర॥ 95333 32611, 93906 11350

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూం+భోజనం HYD. PH: 7995984445.

■ విజయవాడలో కానూరు నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు-10, సూపర్‌వైజర్-1, అర్జంట్‌గా కా॥ మంచి జీతం + 3 పూటల భోజనం + రూమ్ కలదు. ✆ 70135 49894, 63046 04536

■ విజయవాడ, రామవరప్పాడు, తాడేపల్లి, గన్నవరం, సూరంపల్లి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.Salary:11,000/-to14,000/-, Age 50 below, Spot Joining ✆ 97034 65118, 88014 97437

■ చెదల నివారణ సంస్థలో పనిచేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను. Qua : 10th, మార్నింగ్ షిఫ్ట్ రూ. 15,000/-, ఈవినింగ్ షిఫ్ట్ రూ. 12,000/-, వెహికల్ తప్పనిసరి ✆ 94945 69895

■ VJA నక్కలరోడ్డులోని దంతవైద్యశాల నందు అసిస్టెంట్లుగా పనిచేయుటకు 10th పాస్/ఫెయిల్ అయిన 30 సం॥లోపు స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర : ✆ 98496 79454

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సాప్ చేయగలరు. 91777 36926

■ D.T.P/ గ్రాఫిక్ డిజైనర్స్ హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో పనిచేయుటకు డిగ్రీ, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, తెలుగు యాపిల్ కీబోర్డ్‌పై అనుభవం ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్ 9160900024/9640400073

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ ఆవులను చూసుకొనుటకు కావలెను. ఫోన్ 8331038931, 9248585901.

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి సంప్రదించినందువల్ల ఎదురయ్యే నష్టాలకు, ఆర్థిక లావాదేవీలకు మా పాఠకులకు ఏ విధమైన బాధ్యత లేదని తెలియజేస్తున్నాము. ప్రకటనదారులతో జరిపే లావాదేవీలకు మేము ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.